కోరుట్ల నర్సింగ్ హోమ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

కోరుట్ల, ఫిబ్రవరి 12: పట్టణంలోని కోరుట్ల నర్సింగ్ హోమ్‌లో సోమవారం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. పట్టణానికి చెందిన నాజియా కౌసర్ తీవ్రమైన కడుపునొప్పి, ఆయాసంతో బాధపడుతూ కోరుట్ల నర్సింగ్ హోమ్‌లో చేరింది. దవాఖాన వైద్యురాలు స్వీతి అనూప్‌రావు మహిళకు పరీక్షలు నిర్వహించి, కడుపులో కణుతులు ఉన్నట్లుగా నిర్ధారించారు. వైద్య పరిభాషలో 'మల్టీపుల్ ఫైబ్రాయిబ్ న్యూట్రస్'గా పిలువబడే అరుదైన వ్యాధిగా వెల్లడించారు. గర్భాశయంలో 8 కిలోల ఫైబ్రాయిడ్ గడ్డలు, అండాశయంలో 7 కిలోల సీరస్ సిస్టాడినోమా గడ్డలను ఆపరేషన్ చేసి తొలగించినట్లు వైద్యురాలు వివరించారు. ఈ శస్త్ర చికిత్సలో వైద్య నిపుణులు స్వీతి, అనూప్‌రావు, నారాయణ, అనస్తీషియా డాక్టర్ జగదీశ్, సిబ్బంది వెంకటేశ్, అకిఫ్, రిహాన్, అజీమ్ పాల్గొన్నారు.

లోపాలను గుర్తించేందుకే వర్క్‌షాప్

ప్రాజెక్ట్ తయారు చేసే విధానాన్ని వివరిస్తున్న వసంత్‌కుమార్

కొడిమ్యాల, ఫిబ్రవరి 12 : వస్తువు తయారీలో లోపాలను గుర్తించేందుకు ముందస్తుగా కంప్యూటర్ అనాలసిస్ సాఫ్ట్‌వేర్‌తో వారం రోజుల వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు మెకానికల్ విభాగాధిపతి కందుకూరి వసంత్ కుమార్ పేర్కొన్నారు. నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ యూజింగ్ ఆన్సిస్ వర్క్ జాయింట్ పేరుతో సోమవారం 6 రోజుల వర్క్ షాప్‌ను మెకానికల్ విభాగాధిపతి ప్రారంభించి మాట్లాడారు. 80 మంది విద్యార్థులు వర్క్ షాపులో పాల్గొని వస్తువుల తయారీలో లోపాలను గుర్తించి ప్రాజెక్ట్‌ను రూపొందించనునట్లు చెప్పారు. కార్యక్రమంలో హైదరాబాద్ సిములైజేషన్ ఇంజినీర్ రిసోర్స్ పర్సన్ రాజ మహేంద్ర, మెకానికల్ ఫ్యాకల్టీ కో కన్వీనర్ సురేశ్ అర్జున, కో ఆర్డినేటర్ నర్సయ్య, వివిధ విభాగాధిపతులు తదితరులున్నారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

కథలాపూర్, ఫిబ్రవరి 12: భూషణరావుపేటలో ప్రజాగాయకుడు గద్దర్ విగ్రహ ఏర్పాటుకు సామాజిక తెలంగాణ ధూంధాం రాష్ట్ర అధ్యక్షుడు మారంపెల్లి రవీందర్ భూమిపూజ చేశారు. కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గద్దర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర కోఆర్డినేటర్ అంతడుపుల నాగరాజు, ఓయూజేఏసీ నాయకుడు గణేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు సత్యనారాయణ, భాస్కర్, భూమయ్య, లక్ష్మీరాజం, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, కూన శ్రీనివాస్, గణేశ్, శేఖర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మల్యాల/కొడిమ్యాల/మల్లాపూర్ /కథలాపూర్/ పెగడపల్లి, ఫిబ్రవరి 12: మల్యాల ఎస్ఐగా అబ్దుల్ రహీం, కొడిమ్యాల ఎస్ఐగా ఎస్ సందీప్, మల్లాపూర్ ఎస్ఐగా కిరణ్ కుమార్, కథలాపూర్ ఎస్ఐగా నవీన్‌కుమార్, పెగడపల్లి ఎస్ఐగా జాడి రామకృష్ణ ఆయా ఠాణాల్లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అంతకుముందు సిబ్బంది ఎస్ఐలకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు. మల్యాల సీఐ దామోదర్‌రెడ్డిని ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిశారు.

మురుగుకాల్వలో చెత్త తొలగింపు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

కొడిమ్యాల, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని వివేకానందనగర్‌లో పారిశుధ్యంపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'మురుగు కాలువల్లో పేరుకు పోయిన చెత్త' పేరుతో వార్త ప్రచురితం కాగా గ్రామ ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ స్పందించారు. సోమవారం పారిశుధ్య కార్మికులను పంపించి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. దీంతో కాలనీ వాసులు 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, DUDAM SWAPNA R/o. 1-8-40/1, PADMA NAGAR, VILLAGE AND MANDAL SIRCILLA, DIST; RAJANNA SIRCILLA, TS Changed My Name As GORITYALA NANDITHA W/o. GORITYALA MADHU BABU.
NT-paramesh goud

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యువతికి ఆర్థిక సాయం

జగిత్యాల, ఫిబ్రవరి 12 : శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రూరల్ మండలం హాబ్సీపూర్‌కు చెందిన కీ.శే గాజంగి మారుతి, లక్ష్మి కనిష్ట పుత్రిక అర్చన వివాహానికి రూ.10వేలు ఆర్థిక సాయం పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ అందజేశారు. అలాగే గీతా సిల్క్ హౌస్ అధినేత కీ.శే కస్తూరి జగదీశ్వర్ జ్ఞాపకార్థం, ఆయన కుమారుడు కస్తూరి శశిధర్ పెండ్లి పట్టుచీరను అర్చనకు కానుకగా అందించారు. కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అనుమల్ల శ్రీనివాస్, మానపురి శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, జోగ మల్లేశం, మాచర్ల శంకర్, అలుస దయాకర్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం ప్రారంభం

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలో రూ.5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ బొమ్మెన జమున-స్వామి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పు రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ సౌకర్యం

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మద్దులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సంత్ సేవాలాల్ ఆలయం వద్ద ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో సోమవారం నూతనంగా బోర్‌వెల్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గిరిజనులు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వసతులు కల్పించాలి

మల్లాపూర్, ఫిబ్రవరి 12: రేగుంట క్రీడా మైదానంలో వసతులను కల్పించాలని కోరుతూ సోమవారం ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గణవేణి మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సభ్యులు పాల్గొన్నారు.

కార్యవర్గం

కోరుట్ల, ఫిబ్రవరి 12: పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలు సోమవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా రాజేశ్, ఉపాధ్యక్షుడిగా నరేశ్, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కోశాధికారిగా ప్రభాకర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. నూతన కమిటీని పలువురు సంఘ నాయకులు అభినందించారు.

ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతుల స్వీకరణ
- పరిష్కరించాలని ఆదేశం

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, ఫిబ్రవరి 12 : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వెల్లడించారు. బీఆర్ఎస్‌వీ నాయకుడు బోగోజి ముఖేశ్ ఖన్నా ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచాలని, జగిత్యాల నుంచి జన్నారం, వయా సారంగాపూర్ మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువ ఉండడంతో విద్యార్థులు ఇబ్బంది ఉన్నదన్నారు. పరీక్షా సమయాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులను నడపాలని కలెక్టర్ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, ఆర్డీవోలు నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్‌తో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణపై అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశామని చెప్పారు. ఇందులో కొంతమంది ఆఫీసర్లు మాత్రమే రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుంచి ఎటువంటి రిపోర్ట్ రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లను తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఒక సపోర్ట్ సిస్టమ్‌లా ఉండాలని, పిల్లలు ఎలా చదువుతున్నారు, హాస్టళ్లలో ఏం జరుగుతున్నది అన్న విషయాలను తెలుసుకొని రిపోర్ట్ పంపించాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోలను అభినందిస్తున్న దావ వసంత

స్థాన చలనం ఉద్యోగికే కానీ.. సేవలకు కాదు..

జగిత్యాల, ఫిబ్రవరి 12 : స్థాన చలనం ఉద్యోగికే కానీ సేవలకు కాదని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో సేవలందించి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న జిల్లాలోని ఎంపీడీవోలను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రజల్లో గుర్తింపు, గౌరవం చిరకాలం ఉంటాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రఘువరణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

మండల ప్రజావాణికి అధికారులు డుమ్మా

మల్యాల, ఫిబ్రవరి 12 : ప్రతి సోమవారం మండల స్థాయిలో తహసీల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి అధికారులు డుమ్మా కొట్టారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ప్రజావాణి నిర్వహించాల్సి ఉండగా ఐసీడీఎస్ నుంచి సూపర్ వైజర్ పవిత్ర, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గంగామణి మాత్రమే హాజరయ్యారు. దీంతో వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకోవడానికి వచ్చిన ప్రజలు వెనుదిరిగి పోయారు. ఈ విషయమై మల్యాల తహసీల్దార్ మునీందర్‌ను వివరణ కోరగా గెజిటెడ్ స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ అధికారులుగా బాధ్యతలు అప్పగించడంతోనే మండల స్థాయి ప్రజావాణికి హాజరు కాలేకపోయారని, నాన్ గెజిటెడ్ స్థాయి అధికారులు సైతం రాక పోవడంపై సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్‌కు విన్నవిస్తామని వెల్లడించారు. వచ్చే ప్రజావాణి నుంచి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రజావాణికి హాజరైన ఇద్దరు అధికారులు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

జగిత్యాల, ఫిబ్రవరి 12 : ఈ నెల 16 నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన, నాయకులు చంద్రయ్య, శేఖర్, సలీం, హరీశ్, మహ్మద్, లక్ష్మణ్, వికాస్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మండల ఆర్ఎంపీ, పీఎంపీ కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా కుసుమ శంకర్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా గాజుల గంగాధర్, కోశాధికారిగా కుంటాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ కార్యవర్గం

జగిత్యాల, ఫిబ్రవరి 12 : రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ లాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఎన్నికలు జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా రాములు, కార్యదర్శిగా సునంద్ రావు, కోశాధికారిగా వినయ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా సాయి కృష్ణ, ఉపాధ్యక్షులుగా ఉమాదేవి, సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా సతీశ్ కుమార్, సామ్రాట్, సలహాదారులుగా చిన్నరాజయ్య, జలజ, కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్, విజయలక్ష్మి, కల్పన, రాజమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గం తరపున అసోసియేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు.

పద్మశాలీ సేవా సమితి కార్యవర్గం

జగిత్యాల, ఫిబ్రవరి 12 : జిల్లా కేంద్రంలోని వాణీనగర్ పద్మశాలీ సేవా సమితి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కొక్కుల ప్రభాకర్, వాసం రఘు కుమార్‌ను సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆసం శ్రీనివాస్, చింతకింది నరేందర్, సహాయ కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా శ్రీహరి, డైరెక్టర్లుగా శ్రీనివాస్, భాస్కర్, సురేశ్, రాజేందర్, రఘు, రవి, మహిళా డైరెక్టర్లుగా జయశ్రీ, సుధ, లత, సూర్యకళ, అనూరాధ, లక్ష్మీప్రసన్న ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా చెన్న చంద్రయ్య, సలహాదారులుగా గుర్రం దయాకర్, అడ్లగట్ల రవీందర్, ఎనగందుల నగేశ్ నియామకయ్యారు.

సైబర్ మోసం.. రూ.1.25 లక్షలు మాయం

కొడిమ్యాల, ఫిబ్రవరి 12 : సైబర్ నేరగాళ్లు లాటరీ పేరిట టోకరా ఇచ్చారు. ముగ్గురి బ్యాంకు ఖాతాల నుంచి రూ. 1.25 లక్షలు దోచేశారు. వివరాల ప్రకారం.. కొడిమ్యాల మండలం నాచుపల్లికి చెందిన సౌమ్యకు సోమవారం సాయంత్రం 9873822391 నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. మీకు రూ. 5 లక్షల లాటరీ తగిలిందని, ఈ మొత్తం ఒకే సారి ఖాతాలో జమచేయడం కుదరదని ఇందుకు మరో ముడు ఖాతాల నంబర్లు కావాలని నమ్మబలికారు. దీంతో గ్రామానికి చెందిన సంధ్య, సుమన్, రమేష్ ఖాతా నంబర్లు, వాటి ఫోన్ నంబర్లు ఇచ్చింది. వెంటనే సైబర్ నేరగాళ్లు వారికి ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని అడగడంతో వారు చెప్పారు. వారి నలుగురి ఖాతాల్లో నుంచి లక్షా 25 వేల డ్రా అయినట్లు మెసేజ్ రావాడంతో మోసపోయామని గ్రహించారు. వెంటనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి రూ.3కోట్లు మంజూరు

కోరుట్ల/ కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 12 : కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.3కోట్లు మంజూరైనట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు ఎంజీఎన్ఆర్‌టీఎస్ ద్వారా రూ.3కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఇబ్రహీంపట్నంలో 19 పనులకు గానూ రూ.72లక్షలు, మల్లాపూర్‌లో 27 పనులకు రూ.97లక్షలు, కోరుట్లలో 18 పనులకు రూ.62 లక్షలు, మెట్‌పల్లిలో 18 పనులకు రూ.69 లక్షలు మంజూరయ్యాయని వెల్లడించారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాదిగ సంక్షేమ సంఘ కార్యవర్గం

కోరుట్ల, ఫిబ్రవరి 12: పట్టణంలోని జాంబవంత మాదిగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా మారంపల్లి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా బొల్లె గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌కుమార్, సహాయ కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా నర్సయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వెల్లడించాఉ. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సత్కరించారు.

బంగారు గొలుసు చోరీకి యత్నం

రాయికల్, ఫిబ్రవరి 12 : రాయికల్ శివారులోని జనమాయి చెరువు వద్ద ఒంటరిగా బట్టలు ఉతుకుతున్న మహిళ మెడలో నుంచి ఇందిరానగర్‌కు చెందిన పడిగెల రాజేశ్ బంగారు గొలుసు దొంగతనం చేయడానికి సోమవారం యత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ అజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ మహిళ చెరువు వద్ద బట్టలు ఉతుకుతుండగా రాజేశ్ అక్కడికి వచ్చి మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు దొంగలించడానికి యత్నించాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న వారు వచ్చి అతడిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినట్లు వెల్లడించారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాయికల్, ఫిబ్రవరి 12 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలో రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న హంపిని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన హంపిని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను హెచ్ఎం శ్రీపతి రాఘవులు అభినందించారు. ఇక్కడ ఉపాధ్యాయులు రమేశ్, రవీందర్, మల్లేశం, గంగాజమున, సత్యనారాయణ, వనజ, జ్యోతి, నాగరాజు, శ్రావణ్, సుజాత పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

జగిత్యాల, ఫిబ్రవరి 12 : లక్ష్మీపూర్ మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో మహిళా సాధికారత సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. బేటీ బచావో, బేటీ పడావో పథకం, మహిళా హక్కులు, సాధికారత, బాల్య వివాహాలు, సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్, టోల్‌ఫ్రీ నంబర్లు, పోక్సో చట్టం, సెల్‌ఫోన్ వాడకం, పిల్లల్లో వ్యక్తిగత వికాసం తదితరర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, మహిళా సాధికారత టీం సభ్యులు అశ్విని, గౌతమి, హిమశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అవకాశం కల్పించాలి

మారుతీనగర్, ఫిబ్రవరి 12: డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీలో అవకాశం కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో నిరుద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. 30 సంవత్సరాల నుంచి డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయడం లేదని తెలిపారు. టెక్నికల్ కోర్సులు, బీఎఫ్ఏ, ఏఎఫ్ఏ కోర్సు చేసిన అభ్యర్థులు జిల్లాలో వేల సంఖ్యలో ఉన్నారని, ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో ఉపాధి లేక కళను నలుగురికి పంచే అవకాశం లేక అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకను వెలికి తీసే అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ మారుతీచారి, రవి, నరేందర్, సురేశ్ ఉన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

పలుచోట్ల శోభాయాత్రలు

కోరుట్ల, ఫిబ్రవరి 12: పట్టణంలోని శివ మార్కండేయ కోటి నవదుర్గా ఆలయంలో సోమవారం పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భక్త శివ మార్కండేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రుద్ర శ్రీనివాస్, సుధాకర్, మధు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, గంగాధర్, విశ్వనాథం, నాగభూషణం పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంతో పాటు వర్షకొండ, వేములకుర్తి తదితర పద్మశాలీ సంఘ భవనాల్లో సోమవారం భక్త మార్కండేయ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ మహారుషి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గణేశ్, వరప్రసాద్, అశోక్, శ్రీవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఫిబ్రవరి 12 : మెట్‌పల్లి పట్టణంలోని మార్కండేయ ఆలయంలో సోమవారం శ్రీ భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు రాజారాం ఆధ్వర్యంలో వేదపండితులు బుక్కమఠం సంతోష్ ప్రత్యేక పూజలు చేపట్టారు.

గొల్లపల్లి, ఫిబ్రవరి 12: గొల్లపల్లి, రంగధామునిపల్లి, శ్రీరాములపల్లి, వెనుగుమట్ల, లొత్తునూర్ గ్రామాల్లోని మార్కండేయ ఆలయాల్లో జయంతిని పురస్కరించుకుని కుంకుమ పూజలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చెందోలి, రాఘవపట్నం, రాపల్లి గ్రామాల్లో కుల సంఘం నాయకులు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చౌటపల్లి తిరుపతి, అలిశెట్టి రవీందర్, రమేశ్, కొక్కుల భూమయ్య పాల్గొన్నారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద పద్మశాలీ సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు దశరథం, మాజీ మండలాధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పద్మశాలీ సంఘంలో ధ్వజారోహణం కార్యక్రమంలో సంఘం నాయకులు

మేడిపల్లి, ఫిబ్రవరి 12 : మేడిపల్లి, భీమారం మండలాల్లో మార్కండేయ జయంతిని పద్మశాలీ సంఘ సభ్యులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఇక్కడ దమ్మన్నపేట పద్మశాలీ సంఘ సభ్యులు గంగారాం, గంగాధర్, ప్రకాశ్, నరేశ్, గజానందం, సంకీర్తన్ పాల్గొన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 12: మండలంలోని శ్రీ భక్త మార్కండేయస్వామి ఆలయాల్లో సోమవారం స్వామివారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాజుల నర్సయ్య, బోగ గంగాధర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి, ఫ